

పీజీ మూడో సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, అనుబంధం పిజి కళాశాలలో జరగాల్సిన మూడవ సెమిస్టర్ పిజి పరీక్షలను జనవరి 21 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణాధికారి రాజమాణిక్యం తెలిపారు. 2025, జనవరి 5 నుంచి జరగాల్సిన పిజి మూడవ సెమిస్టర్ పరీక్షలను యుజిసి నెట్ పరీక్షల నేపథ్యంలో జనవరి 21 నుంచి జరుగుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం చేసిన పోరాటాల ఫలితంగా ఎస్వీయు, అనుబంధ కళాశాల పరిధిలోని పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలను 5 వ తేదీ నుంచి 21 తేదీకి మార్పు చేయడం జరిగిందని ఆ సంఘం వర్సిటీల కన్వీనర్ ఉసిరికాయల అశోక్ కుమార్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడంతోపాటు విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థి అభివద్ధి కోసం నిరంతరం కషి చేస్తుందన్నారు.

పక్షుల పండుగ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

కాలగమనంలో... కొంగొత్త లక్ష్యాలతో...!

• నూతన సంవత్సరానికి స్వాగతం • హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

కాలచక్రం ఆగకుండా తిరుగుతూనే ఉంది.. క్యాలెండర్ మారింది.. సంవత్సరం, నెల, తేదీ అన్నీ మారాయి.. కొత్త సంవత్సరంలోకి కొంగొత్త ఆశలతో అందరం నూతన సంవత్సరానికి స్వాగతం పలికాం.. ఏదిఏమైనా గతం కంటే భవిష్యత్ బాగుండాలని అందరం అనుకుంటాం.. ఖచ్చితంగా ఈ ఏడాది చేసి తీరాల్సిందేనని ప్రతినబూనుతాం.. యువత మంచి మార్పు కోరుతూ మంచి నడవడికతో, విలువలతో ముందుకెళ్లాల్సి ఉంది.. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై పోరాటాన్ని కొనసాగించాల్సి ఉంది. ముఖ్యంగా తిరుపతి లాంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో హిందోన్మాదుల ఆగడాలు మితిమీరాయి. కూటమి ప్రభుత్వం ముందుండి ఆగడాలకు అండగా నిలుస్తోంది.. సమస్యలన్నీ పక్కన పెట్టి వేదాలు, ఉపనిషత్తుల్లో అన్నీ ఉన్నాయని, ఎక్కువమంది పిల్లల్ని కనాలనీ తదితర సనాతన భావాలతో ముందుకెళ్లేలా అధినేతల ప్రసంగాలు ఈ దేశాన్ని ఎటు తీసుకుపోతున్నాయోననే భయం అభ్యుదయవాదులకు పట్టుకుంది. అయినా ప్రశ్నిస్తూనే ఉంటామన్నది వామపక్ష భావన. ఏమైతేనేం ఆగదు ఆగదు ఈ పోరాటం అని, సమస్యలున్నంత వరకూ పోరాటాలు ఉంటూనే ఉంటాయి. ముఖ్యంగా 2025 చివరి రోజు ప్రారంభమైన సిఐటియు అఖిల భారత మహాసభలు ఉద్యోగ కార్మికులకు 2026కు సంబంధించిన పోరాటాలపై దిశానిర్దేశం చేయనున్నాయి.

ఓ వైపు గంజాయ్‌తో యువత ఎంజాయ్ చేస్తూ, చదువు, నిరుద్యోగం, నిరుద్యోగ భృతి సమస్యలపై ఏమాత్రం ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదు. సైబర్ నేరాలు పెరిగాయి. 'ఈజీమనీ' కోసం యువత వెంపర్లాడే పరిస్థితి.. పెద్దమొత్తంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతూనే ఉంది. గంజాయ్ సరిహద్దులు దాటుతూ విద్యాలయాల తలుపులు తడుతోంది. రానున్న కాలంలో గంజాయ్ పెద్ద సమస్యగా మారే పరిస్థితులు సమీపంలోనే ఉన్నాయి. మద్యం బెల్ట్‌షాపుల్లో ఏరులై పారుతోంది. ఇంటి తలుపు తట్టి మరీ మద్యం బాటిళ్లు ఆర్డర్‌పై వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

దీర్ఘకాలిక సమస్యలైన కార్మికులకు కనీస వేతనం పాలకులకు పట్టడం లేదు. విలీనం పేరుతో మళ్లీ మూతవేయడానికి పాఠశాలల్లో విద్యార్థుల లెక్కలను మళ్లీ తీస్తున్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం (ఒపిఎస్) ఉద్యోగులకు అమలయ్యే పరిస్థితి లేదు. మరోవైపు బాలాజీ రైల్వే డివిజన్ కోసం జిల్లాలో ఉద్యమం ప్రారంభమయ్యింది. టిటిడిలో చిరువ్యాపారులు దీర్ఘకాలికంగా రిలేదీక్షలు చేస్తూనే ఉన్నారు. ఆస్పత్రుల్లో ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువగా ఉండటం వల్ల ఉన్నవారిపై అదనపు భారంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్య, వైద్యానికి లక్షలు, కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి. చివరకు పార్కుల్లో వాకింగ్‌కు డబ్బులు వసూలు చేసే రోజులు ప్రారంభమయ్యాయి. అంతా కమర్షియల్.. డబ్బుంటేనే సేవ అనేలా వ్యవస్థలో 'సేవ' మృగ్యమయ్యింది.

మామిడి రైతులకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం ప్రకటించినా, గుజ్జు ఫ్యాక్టరీల నుంచి ఇప్పించే 'సత్తా' ఉన్నతాధికారులకు లేకపోయింది. దీంతో మామిడి చెట్లు మానులైనా, చివరకు కొట్టివేసే పరిస్థితి కనిపిస్తోంది. వరి, వేరుశనగ, చిరుధాన్యాలకు గిట్టుబాటు ధర లేదు. భూములను కారుచౌకగా ఎపిఐఐసి సేకరిస్తూ కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోంది.. ముఖ్యంగా టూరిజం ప్రాంతాలు 'కమర్షియల్' కానున్నాయి. వికసిత భారత్, విజన్ 2047 పేరుతో పిపిపి పద్ధతిలో ప్రజల ఆస్తిని 'కార్పొరేట్ల'కు కట్టబెట్టేందుకు రానున్న సంవత్సరం వేదికయ్యే ప్రమాదం ఉంది. ఏదిఏమైనా కార్పొరేట్లకు, ప్రజలకు మధ్య అంతరాలు రోజురోజుకూ పెరిగిపోతూ 'బతుకు' భారం అవుతుంది. అందుకే పోరాటాలే సమస్యల పరిష్కారానికి శరణ్యం.

యువత తస్మాత్ జాగ్రత్త

ఆంగ్ల నూతన సంవత్సరాది పురస్కరించుకొని, గంజాయి మత్తు పదార్థాలు వంటిని సేవించి ఇతరులను ఇబ్బంది పెట్టడం చేయవద్దని, బైక్ రేసులు వంటి వాటిలో పాల్గొనవద్దు. నిత్యం నిఘానేత్రాలు ప్రతి ఒక్కరిని గమనిస్తూ ఉంటాయి. ఎవరైనా హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవు. ఆహ్లాదకర వాతావరణంలో అందరూ కలుపుకొని నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ఆనందంగా ఉండాలి. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- ఎల్. సుబ్బరాయుడు,
జిల్లా ఎస్పీ, తిరుపతి.

విద్యుత్ కార్మికుల పోరాట విజయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

నూతన సంవత్సరంలో విద్యుత్ కార్మికులు తీపి కబురు అందుకున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాడిన పోరాటానికి 2025 డిసెంబర్ 31వ తేదీకి ఫలితం లభించింది. సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై పోరాటం చేస్తే సమస్య కచ్చితంగా పరిష్కారం అవుతుంది అనేదానికి మరో నిదర్శనం. నాలుగు సంవత్సరాల మునుపు వాచ్ అండ్ వార్డులు నుండి షిఫ్ట్ ఆపరేటర్ అయినటువంటి వారికి ప్రమోషన్లు ఇచ్చిన జీతాలు మాత్రం తగ్గించారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ కార్యదర్శులు అనేకసార్లు డిస్కం సీఎండి నుంచి ఈ రాష్ట్ర సీఎం వరకు అనేక ప్రయత్నాలు చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అనేకసార్లు ఏపీఈఆర్సి చైర్మన్ తో చర్చించారు. మా సమస్య పరిష్కరించండి అని 35 రోజులు రిలే నిరాహార దీక్షలు సైతం నిర్వహించారు. సిఐటియు కార్మికుల పక్షాన ఉండి చేసిన పోరాటానికిగాను ఆ సమస్యకు ఈరోజు పరిష్కారం లభించింది . దీనికి కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లి లాంటి సిఐటియు యూనియన్ నిత్యం తమ సమస్యలపై పోరాటం చేసి, సమస్యలు పరిష్కరిస్తోందని విప్లవాభివందనాలు తెలిపారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి కుమార్, శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. జిల్లా నాయకులు మురళి, రవికుమార్, నూర్‌బాష, సోము, వారధి హర్షం వ్యక్తం చేశారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్

బీవీపాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రమణ ప్రసాద్, డీఎఫ్ఓ హారిక, డిఎస్పీలతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేశారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్‌ను జరుపుకున్నామని, ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సూళ్లూరుపేట, నేలపట్టు, బివి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్, శ్రీ సిటీ, ఉబ్బలమడుగు జలపాతం తదితర ప్రాంతాలల్లో ఫెస్టివల్ నిర్వహణ కార్యక్రమాన్ని జరుపుతున్నారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ను విజయవంతం చేయడానికి ఈ ఏడాదీ రాజకీయ నాయకులు, మీడియా సహకారంతో విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకు తగిన విధంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తత ప్రచారం చేపట్టాలన్నారు. బీవిపాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని, అటకానితిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని, అదే తరహాలో ప్రస్తుతం నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చెయడానికి కషి చేస్తామని అన్నారు. నేలపట్టు, బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీఎస్పీ చెంచుబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శ్రీకాళహస్తి ఎంపీడీవో పెంచల శ్యామ్ అన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది మధ్య బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. దైనందిన జీవితంలో వత్తిరీత్యా తీరిక లేకుండా గడిపే అధికారులు, సిబ్బందికి ఇలాంటి క్రీడలు మానసిక, శారీరక ఉత్తేజాన్ని కలిగించడంతోపాటు ఫిట్నెస్ సామర్థ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. డబుల్స్ విభాగంలో జరుగుతున్న ఈ పోటీలు రెండు రోజుల పాటు హెూరాహెూరీగా జరగనున్నాయనీ, అధికారులు, సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

జీవిత లక్ష్య సాధనకు ప్రేరణ అవసరం

ప్రజాశక్తి - క్యాంపస్

జీవితంలో లక్ష్య సాధనకు సరైన ప్రేరణ అవసరమని, అలాంటి ప్రేరేణ కార్యక్రమాలను టిటిడి యాజమాన్యం అందిస్తుందని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి అన్నారు. విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ మీనాకుమారి మాట్లాడుతూ లక్ష్యాల వైపు నడిపించడానికి మనలో అంతర్గత శక్తి అవసరమన్నారు. బుద్ధి చెప్పింది వింటూ ఉండాలని, నిరాశను అధిగమిస్తూ, ఆత్మవిశ్వాసంతో సమస్యలను పరిష్కరించుకుంటూ లక్ష్యాలను ఛేదించే దిశగా ఆలోచనా విధానం ఉండాలన్నారు. పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు ఎలా సాధించాలో సూచనలిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయమ్మ, డాక్టర్ స్నేహలత, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ జానకి రామిరెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్లు తనిఖీ

ప్రజాశక్తి - రేణిగుంట

జిల్లాకు సంబంధించిన ఈవిఎంలను భద్రపరచిన గోదాము వద్ద నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్‌లో భద్రపరచిన ఈవీఎం గోదావును బుధవారం రాజకీయ ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. గోడౌన్ ఇన్‌ఛార్జి సుధారాణి, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రసాద్, తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముంపు బాధితులను ఆదుకుంటాం : ఎంఎల్ఏ

ప్రజాశక్తి - కెవిబిపురం

మండలంలోని పెద్దరాయలచెరువు ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం భరోసా ఇచ్చారు. కెవిబిపురం మండలంలోని కళత్తూరు, పాతపాలెంలో పర్యటించి గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ దాతృత్వంలో ముంపు బాధిత కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు, టైలరింగ్ కుట్టుమిషన్లు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, ప్రత్యేక అవసరాల వ్యక్తులు, వితంతువులు, డయాలసిస్ పేషంట్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేశారు.

పింఛన్ల పంపిణీలో మూడో స్థానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను నూతన సంవత్సరం సందర్భంగా ముందుగానే లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ ప్రభుత్వ ఆదేశానుసారం లబ్ధిదారులకు డిసెంబర్ 31నే పింఛన్ల పంపిణీ పూర్తి స్థాయిలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తదితర అధికారులు అన్ని ఏర్పాట్లను చేసి పింఛన్ పంపిణీ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో 94.40 శాతం పంపిణీ జరిపి తిరుపతి జిల్లా మూడవ స్థానంలో నిలిచింది.

- పింఛన్ పంపిణీతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తిరుపతి ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అన్నారు. 21వ డివిజన్ సీతమ్మనగరంలో పింఛన్లను లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. తిరుపతిలో ప్రతి నెలా 18,564 మందికి 8 కోట్ల 22 లక్షల 45వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.
- శ్రీకాళహస్తిలో.. వ ద్ధాప్యం, అనారోగ్యం, వైకల్యంలాంటి సమస్యలను ఎదుర్కొంటూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రత కల్పించడం కోసం ఉద్దేశించిన పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. 18వ వార్డు పరిధిలోని పూసల వీధి నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులుచే యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ నిరంతరం ముందడుగులో ఉంటుందని కొనియాడారు. తాను కూడా ఉపాధ్యాయుల పట్ల అత్యంత గౌరవాన్ని కలిగి ఉన్నానని ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని తెలిపారు. ఎమ్మెల్యేకి యూటీఎఫ్ టౌన్ కమిటీ తరపున సన్మానం చేసి చిరు కానుకను అందించారు. యుటిఎఫ్ తిరుపతి నగర శాఖ జిల్లా కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ మోహన్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఖాదర్ భాషా, అధ్యక్షులు వై హేమాద్రి బాబు, మహిళా కన్వీనర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

తొలిరోజే రైల్వేకోడూరు అభివృద్ధిపై...

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

జిల్లా పునర్విభజన అనంతరం పరిపాలన వ్యవస్థ మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లాలో కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గం, కోడూరు తహసీల్దారు కార్యాలయాన్ని ఎంఎల్ఏ అరవ శ్రీధర్ తో కలిసి సందర్శించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ అరవ శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచనలు, ఆదేశాలు, ప్రజల ఆంక్షల మేరకు అన్నమయ్య జిల్లా నుంచి రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపడంతో రైల్వేకోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రైల్వేకోడూరులో అభివృద్ధి చేయాల్సిన అంశాలను కలెక్టర్‌తో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పూర్తిగా ఐదు మండలాలను తిరుపతిలో కలిపారన్నారు. 76 సచివాలయాలలో ఉన్న అధికారులకు, ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు జిల్లా పేరును తిరుపతిగా మార్చాలని, ఆయా మండలాలు తిరుపతి డివిజన్ కిందకు వస్తాయని సూచించారు. రేణిగుంట - కడప నేషనల్ హైవే సంబంధించి ఫారెస్టు క్లియరెన్స్ వచ్చిందని, రెండు మూడు నెలల్లోనే పనులు ప్రారంభిస్తామన్నారు. రైల్వేకోడూరులో వెనుకబడిన మండలాలైన పెనగలూరు, చిట్వేల్, పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వేకోడూరుల్లో ఉన్న సమస్యలను చర్చించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

పట్టాదారు పాస్ పుస్తకాలను పట్టాదారులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, వీఆర్ఓలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో కొత్త ఏడాదిలోని జనవరి 2వ తేదీ నుండి బీహెచ్‌పీ పాస్‌బుక్‌లను జారీ చేయాలని ఆదేశించారు. పాస్‌బుక్‌లను సరైన రశీదుతో నేరుగా పట్టాదారులకు పంపిణీ చేయాలన్నారు., మ్యుటేషన్లు, పెండింగ్‌లో ఉన్న సేవలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అందరినీ ఆదేశించారు.

స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధి క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి - చంద్రగిరి

స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధికి సంబంధించి త్వరలో ప్రారంభించనున్న భవనాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవితో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రకృతి వ్యవసాయం, అనిమల్ హాస్టల్, సబ్‌స్టేషన్, రంగంపేట మోడల్ స్కూలు నిర్మాణం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (50 పడకలు), ఈ సంజీవిని ప్రాజెక్టు, టాటా డిఐఎన్‌సి తదితర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ప్రసాద్‌రావు, పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ రవికుమార్, డిఎంహెచ్‌ఓ బాలకృష్ణనాయక్, ఎపిఎంఐపి పీడీ చిన్నరెడ్డెయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆర్.లోకనాథం పాల్గొన్నారు.

పచ్చదనం పెంచేలా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ నగరంలో ప్రధాన రోడ్లలోని డివైడర్లలో, కూడళ్లలో పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని వెంగమాంబ కూడలి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, ఎస్‌వి నగర్ తదితర ప్రాంతాల్లో డివైడర్లను, కూడళ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రహరీగోడలకు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పెయింటింగ్ చేయించేలా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజినీర్ గోమతి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డిఇలు మధు, మహేష్, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరసారత్నం ఉన్నారు.

నగరాభివృద్ధే లక్ష్యం : ఆరణి

తిరుపతి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరంలో మట్టిరోడ్లు లేకుండా చూస్తామన్నారు. మూడో డివిజన్ పరిధిలోని నారాయణపురంలో మహాలక్ష్మి అపార్టుమెంట్ నుంచి కౌస్తుభం అపార్టుమెంట్ వరకూ పది లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు బుధవారం భూమిపూజ చేశారు. అలాగే కైకాల చెరువు ప్రాంతంలో రూ.38 లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు, రూ.23 లక్షలతో శ్రీపురంలో నిర్మించే సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

తిరుమలలో టీటీడీ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్న నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు బుధవారం సాయంత్రం శ్రీవారి ఆలయ ప్రాంగణం, లడ్డూ కౌంటర్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. టీటీడీ కల్పించిన సౌకర్యాలపై శ్రీవారి ఆలయం వద్ద వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని వెలుపలికి వచ్చిన భక్తులతో స్వయంగా మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నారు. దర్శన క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేసిందని భక్తులు ఛైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లడ్డూ కౌంటర్ వద్దకు చేరుకున్న ఛైర్మన్ లడ్డూ విక్రయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని, కావాల్సినన్ని లడ్డూలు దొరుకుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా రోజుకు 4.80 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నట్లు ఛైర్మన్ వివరించారు. అన్ని కౌంటర్లు తెరచి ఉంచి, ఎలాంటి జాప్యం లేకుండా భక్తులకు కావాల్సినన్ని విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, నరేష్ పాల్గొన్నారు.

శ్రీవారి ట్రస్ట్ కు రూ.కోటి విరాళం

తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. 'ఈ డిప్' ద్వారా భక్తులకు ముందుగానే టికెట్లను కేటాయించారు. దీంతో కుటుంబ సమేతంగా తరలివచ్చి శ్రీవారిని భక్తులు సులువుగా దర్శించుకుంటున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భారీగా తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొంటున్నారు. వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని తరించిపోతున్నారు. అలాగే కానుకలు సైతం భారీగా సమర్పిస్తున్నారు. టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి, గుంటూరు విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీకి భారీ విరాళం అందజేశారు. టీటీడీ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఆయనను ఛైర్మన్ అభినందించారు.

చైల్డ్ ట్యాగ్‌తో భద్రతా చర్యలు

తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న చైల్డ్ ట్యాగ్ భద్రతా చర్యల్లో భాగంగా శ్రీవారి దర్శనానికి వచ్చిన నరసరావుపేట పట్టణం, పల్నాడ్‌రోడ్డు, అరండల్‌పేట ఒకటో లైన్ నివాసి ఉమ కుమార్తె ప్రజ్ఞ (5)ను సురక్షితంగా గుర్తించారు. లేపాక్షి సర్కిల్ వద్ద చైల్డ్ ట్యాగ్ టీమ్ బాలికకు చైల్డ్ ట్యాగ్‌ను అమర్చారు. దర్శనం అనంతరం నాదనీరాజనం ప్రాంతంలో ఆడుకుంటున్న సమయంలో బాలిక దారితప్పింది. వెంటనే అప్రమత్తమైన చైల్డ్ ట్యాగ్ టీం సిబ్బంది, ట్యాగ్ ద్వారా బాలిక వివరాలను గుర్తించి, ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులకు బాలికను అప్పగించారు. అలాగే కాకినాడ జిల్లాకు చెందిన వెంకట నాగరత్నమణి, భర్త కె.సుబ్రమణ్యం తిరుపతిలో పద్మావతి అమ్మవారి దర్శనం అనంతరం లగేజి, మొబైల్ ఫోన్లను లాకర్‌లో డిపాజిట్ చేసి తిరుమలకు బయల్దేరారు. అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద బస్సు దిగిన అనంతరం ఒకరికి ఒకరు తెలియకుండా వేర్వేరు బస్సులు ఎక్కారు. మొబైల్ ఫోన్లు లేకపోవడంతో ఇద్దరూ భయాందోళనకు గురయ్యారు. నాగరత్నమ్మ అఖిలాండం సమీపంలోని బ్రాడ్‌కాస్టింగ్ సెంటర్ వద్ద ఉన్న చైల్డ్ ట్యాగ్ పోలీసు సిబ్బందిని సంప్రదించగా, కాకినాడలో నివసిస్తున్న కుమారుని సంప్రదించి, తండ్రి సుబ్రమణ్యం ఫోన్ చేసిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. దీంతో తప్పిపోయిన భార్యాభర్తలను సురక్షితంగా కలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ట్యాగ్ టీమ్ సభ్యులు జె.శ్రీనివాస్, ఎస్ఐ కెబి చందనప్రియ, తేజోవతి, సుకన్య పాల్గొన్నారు.

టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

బెంగుళూరుకు చెందిన ఎస్పీ మైక్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.10,07,777 విరాళంగా అందించారు. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం శివకాశికి చెందిన స్టాండర్డ్ మ్యాచ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థల ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

టిటిడి ఎస్వీ గోశాలకు ఎండుగడ్డి విరాళం

టిటిడి ఎస్వీ గోశాలకు టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ఎనిమిది లారీల ఎండుగడ్డిని విరాళంగా అందించారు. ఈ మేరకు ఎనిమిది లారీల గడ్డిని ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏ.వి.ఎన్. శివకుమార్‌కు బుధవారం అందించారు. మూగ జీవులకు ఆహారం అందించాలనే సంకల్పంతో కాకినాడ నుండి పశు గ్రాసాన్ని శ్రీనివాస సేవా ట్రస్ట్ , శ్రీ జ్యోతుల నెహ్రూ ట్రస్ట్ నుండి తీసుకువచ్చి ఉచితంగా అందజేసినట్లు ఆయన చెప్పారు. టిటిడికి చెందిన మూడు గోశాలలకు ఎండుగడ్డిని త్వరలో అందజేస్తామన్నారు. బుధవారం ఇచ్చిన ఎనిమిది లారీల ఎండుగడ్డిని పలమనేరులోని టిటిడి గోశాలకు పంపించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం పశువుల ఆలనా పాలనా ఏ ఏ సమయానికి పశుగ్రాసాన్ని, మందులు, దూడల పెంపకం, మౌళిక సదుపాయాలను టిటిడి ఎస్వీ గోశాల డైరెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

కొట్టే సాయి ప్రసాద్‌కు ఘన సన్మానం

కొట్టే సాయిప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శ్రీకాళహస్తి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం శాలువాలు కప్పి, పూల దండలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి గోపి రాయల్, బలిజ సంఘం నాయకులు కొట్టే రాజేంద్ర నాయుడు, జి కృష్ణయ్య, కే చక్రపాణి చక్రి, జి గోపాల్, ఎస్ జయబాబు, లోకనాథం రాయల్, బాలు రాయల్, ముని కృష్ణయ్య, శ్రీరామ్ గోపి, కొట్టే భూపతి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి: ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ హరిప్రసాద్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బిఎన్ కండ్రిగ ఎస్ఐ హరి ప్రసాద్ సూచించారు. 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల దృష్ట్యా నిబంధనలు పాటించాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయడం, అతివేగంగా వద్దని సూచించారు. బైక్ రేసింగ్‌లకు పాల్పడటం చట్టరీత్యా నేరం అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప వద్దని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాల జప్తు, కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో, కాలనీల్లో డీజేలు ఏర్పాటు నిషేధమని పేర్కొన్నారు. వేడుకల్లో డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడినా సరఫరా చేసినా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో ప్రభృతులు

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఏర్పేడు: స్థానిక ఎంఈఓ కార్యాలయంలో యుటిఎఫ్ 2026 క్యాలెండర్, డైరీ ని ఎంఈవో డి ప్రేమలత, ఏ దయాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు: టిడిపి

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు వుంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆత్మీయ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 'సూపర్ సిక్స్' పథకాల అమలులో తోడ్పడిన బూత్, క్లస్టర్, యూనిట్ స్థాయిలలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన 74 మందిని 'ఉత్తమ కార్యకర్తలు' గా గుర్తించి, వారికి ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు వుంటుందన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉయ్యాల ప్రవీణ్

ఎమ్మెల్యేకు ఎఎంసి చైర్మన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నాయుడుపేట: సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టరు నెలవల విజయశ్రీకి నాయుడు పేట ఏఎంసీ చైర్మన్, జన సేన సూళ్లూ రుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ బుధవారం జనసేన నాయకులతో కలిసి సూళ్లూరు పేటలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించి, ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, నాయుడు పేట ఏఎంసీ డైరెక్టర్లు గిండి సతీష్, కామిరెడ్డి కేశవరెడ్డి , కుందం సొసైటీ డైరెక్టర్ గురునాధం, పెళ్లకూరు మండల అధ్యక్షులు మల్లం విజయ్, పెళ్లకూరు మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను, జనసేన నాయకులు శోభన్ సందీప్, తాళ్ళ రెడ్డి శ్రీనివాస్, జ్యోతిష్, వీర మహిళలు రోహిణి, సల్మా పాల్గొన్నారు.

గుడిమల్లం ఆలయ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామిని కలెక్టర్ డాక్టరు ఎస్ వెంకటేశ్వర్ బుధవారం దర్శించు కున్నారు. అనంతరం దేవస్థానం యూట్యూబ్ ఛానల్‌ను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దేవస్థానం ప్రాచీనమైన శివుని ఆలయాలలో ఒకటని, దేశ నలుమూలల నుండి భక్తులు వస్తుంటారన్నారు. ఈ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింద న్నారు. ఈ నేపథ్యంలోనే బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. దేవాలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి, దేవాలయ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయానికి బోర్డును చైర్మన్‌ను సలహాలు, సూచనలతో మరింతగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అభివృద్ధిలో భాగంగా బుధవారం ఆలయానికి సంబంధించి యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించామని తెలిపారు. డిఆర్డిఏ సహకారంతో డి శశికళ దేవస్థానం సమీపంలో ఏర్పాటుచేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి , ఏర్పేడు తహశీల్దారు భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం, గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయం ఈవో

యూ ట్యూబ్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ధనంజయుల నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

టిడిపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి పరిశుభ్రత పాటించాలని టిడిపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగంరెడ్డి సచివాయ అధికారులను ఆదేశించారు. పుత్తూరు మున్సిపాల్టీ, మొదటి వార్డులో కెటి పురం, పాతపల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను టిడిపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా వుంది? అని అడిగి తెలుసుకుని, మొదటి వార్డులో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వెంటనే శుభ్రపరచాలని సూచించారు. డ్రైనేజ్ సమస్యపై తక్షణమే కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రత పాటించాలని అధ్యక్షులు షణ్ముగంరెడ్డి సచివాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, రామస్వామి రెడ్డి, మదన్, మురళీష్ రెడ్డి శివలింగం, అయ్యప్ప, మహేష్, నారాయణ, శేకుమార్, రవి, అర్జున్, ఆనంద్, కుమార్, మారిముత్తు, బొజ్జిరిసంపత్రెడ్డి, రామరాజు, శేఖర్, విజయ, గణేష్, గోవిందస్వామి, పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక చేయూత

ఆర్థిక చేయూత అందిస్తున్న దాతలు

ప్రజాశక్తి -వాకాడు: తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంలోని పట్టాభిరామాలయం కేంద్రంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వాలమేడు గ్రామానికి చెందిన సోలా అదిశేషమ్మ, ప్రవతి సుజాత అనే ఇద్దరు ఒంటరి మహిళలకు ఆ సంస్థ ప్రతినిధులు ఆరిస్ నరేష్ శర్మ, కందవారం వెంకట విజయకుమార్ చేతుల మీదుగా ఫలసరుకులు, కూరగాయలు, వస్త్రాలు, నగదును బుధవారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దివి అనంత బాబు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న ఇద్దరు ఒంటరి మహిళలకు విశ్రాంత ఉపాధ్యాయులు సంక్రాంతి పర్వదినాల్లో చిరు సాయం అందించారని ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

జాగ్రత్తలు పాటించకుంటే చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నూతన సంవత్సర వేడుకల్లో తగిన జాగ్రత్తలు పాటించుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని ఆకతాయిలు, యువత, ప్రజలకు ఎస్ఐ బి రాఘవేంద్ర హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలపై బుధవారం ఆయన తగిన సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఆకతాయిల పోకిరి చేష్టలు, ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలు తీసుకుంటామని, నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు దూరంగా వుండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

డిఈ లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

మాట్లాడుతున్న సన్మాన గ్రహీత లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-వెంకటగిరి: తన సర్వీసు 18 ఏళ్లపాటు వెంకటగిరిలోనే వివిధ హోదాల్లో పనిచేసి ఉద్యోగ విరమ ణ పొందిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ ను పలువురు ఘనంగా సన్మానిం చారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి మూడు దశాబ్దాల కింద ఎంపిపిలు పని చేసిన మాజీలు, రిటైర్డ్ ఎంపిడిఓలు పాల్గొని అభిమానం చాటుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు డిఈ నిర్వహించిన పాత్రను పలువురు అభినందించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ వెంకటగిరిలో ఇటీవల కాలంలో నియోజకవర్గంలో పలు నూతన ఎంపిడిఓ, తహశీల్దారు కార్యాలయాలు తన హయాంలో నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు నిత్యం వివిధ పనులపై వచ్చే వారికి ఈ కార్యాలయాల్లో కొంత సేపు సేద తీర్చుకునే విధంగా నిర్మించినట్లు తెలిపారు. తనకు అన్ని విధాల సహకరించిన గగన్, పెంచలరెడ్డి, వెంకటేశ్వర్లు, నీలాద్రి, నారాయణమూర్తికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎస్ఈ శంకర్ నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవణయ్య, తిరుపతి జిల్లా డిపిఆర్ఇఓ మధుసూదన్‌రావు, డక్కిలి మాజీ జెడ్‌పిటిసి రామచంద్రయ్య, టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసిసెల్ ఉపాధ్యక్షులు నల్లబోతుల మురళీ, ఎంపిపి తంబిశెట్టి తనూజ, మాజీ ఎంపిపి కడప బ్రహ్మయ్య, వెంకటగిరి ఎంపిడిఓ టి గుణశేఖర్, రిటైర్డ్ ఎంపిడిఓలు కోటేశ్వరరావు, కరిముల్లా పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసిసెల్ ఉపాధ్యక్షులు నల్లబోతుల మురళీ

టిడిపి కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలను ఉత్తమ కార్యకర్తలుగా పార్టీ గుర్తించి వారికి బుధవారం ప్రశంసాపత్రాలు అందించారు. దాసరి కోటేశ్వరరావు, గోళ్ళ మధు, వెలుగులేటి వెంకటేశ్వర్లు, పిలూరు జనార్ధన్ రెడ్డి, మల్లెమాల విష్ణు వర్ధన్ రెడ్డి, దొడ్డగ గౌతం, వప్ప తొట్టి రమేష్, దంపెడు అంజయ్య, గుడి యానాదిశెట్టి, యాళ్ల శ్రీనివాసులులకు బుధవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రశంసా పత్రాల అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాయి సత్యనారాయణ, ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు పాల్గొన్నారు.

ఆలయంలో స్కౌట్ గైడ్ సేవలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నారాయణవనం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ద్వాదశి వేడుకల్లో భక్తులను క్రమబద్ధీకరించడంలో పోలీసులకు, ఆలయ అధికారులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, పుత్తూరు కళ్యాణం పురం ఉన్నత పాఠశాల స్కౌట్ విద్యార్థులు సహాయ, సహకారాలు అందించారు. గుడి లోపల, వెలుపల క్యూ లైన్లలో భక్తులను క్రమ పద్ధతిలో పంపించేందుకు వారికి తాగునీటి సదుపాయాలు కల్పిస్తూ భక్తులకు సేవలు అందించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, ఎస్ఐ రెడ్డిశేఖర్, స్కౌట్ విద్యార్థులను, స్కౌట్ మాస్టర్ జయప్రకాష్, రాజా ఆధ్వర్యంలో సేవను అందించడంపై వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

దశరధరెడ్డికి ఘన సన్మానం

దశరెడ్డిని సన్మానించిన దృశ్యం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పచ్చికాపలం పంచాయతీ నక్కలాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన నసిపిరెడ్డి గారి దశరథరెడ్డిని నడవలూరు గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. నక్కలాంపల్లిలో నసిపిరెడ్డి దశరథరెడ్డి ఉద్యోగ విరమణ చేసి స్వ గ్రామానికి చేరుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నడవలూరులో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తిలో చేరారని, 30 సంవత్సరాలు రామచంద్రపురం, వెదురుకుప్ప మండలాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. దశరథరెడ్డి జన్మదినం, ఉద్యోగ విరమణ ఒకే రోజు కావడంతో మిత్రులు, అభిమానులు దుశ్శాలువ, గజ పూల మాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందించి అభినందనలు తెలిపారు. దశరథ్ రెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరుకుంటూ అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, రజిని, రవికుమార్ రెడ్డి, యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, వేదాంత రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

మూడు చక్రాల సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధి రణధీరపురం గ్రామపంచాయతీకి చెందిన వికలాంగుడు రఫీకి స్థానిక టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అశోక్ సాయంతో మూడు చక్రాల సైకిల్‌ను బుధవారం పంపిణీ చేశారు. రఫీ వికలత్వంతో బాధపడుతున్నాడని తెలపడంతో అశోక్ స్పందించి నగదు సమకూర్చి రఫీకి బుధవారం ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ టిడిపి అధ్యక్షులు కొల్లూరి ఈశ్వరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్ర సమక్షంలో మూడు చక్రాల సైకిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెరుమాళ్, వెంకటేష్, వంశీ, సుశీలమ్మ, లత పాల్గొన్నారు.

అధికారులతో జేసీ సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జె.సి వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం కి పంపే ఫైల్స్ ను నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. అనంతరం కార్యాలయ బోర్డు లలో తిరుపతి జిల్లాకి బదులు నెల్లూరు జిల్లా పేరు ను ఏర్పాటు చేయాలని సూచించారు. గూడూరు ను నెల్లూరు జిల్లా లో విలీనం చేయడంతో జె.సి. వెంకటేశ్వర్లు మూడు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్‌డివో వాణి రెడ్డి , గూడూరు తహశీల్దార్ ఆర్‌విప్రసాద్, గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు ,గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు, చిల్లకూరు , కోట మండలాల , పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు అవార్డులు

అవార్డులు అందిస్తున్న కురపాటి శంకర్‌రెడ్డి

ప్రజాశక్తి -కేవిబిపురం: కేవీబి పురం మండలంలోని 39 పంచాయతీల్లో పార్టీకి కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను గుర్తించి అవార్డులు అందజేస్తున్నామని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మునిస్వామి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి చేతుల మీదగా అవార్డులను అందించారు. అనంతరం మునస్వామి యాదవ్ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలను ఎప్పుడు మర్చిపోదని అందుకు ఉదాహరణగా ఉత్తమ కార్యకర్తల అవార్డు ఇవ్వడం చాలా గర్వకారంగా ఉందన్నారు ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రతి ఒక్కరూ ఉత్తమ కార్యకర్త అవార్డును తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరబాబు నాయుడు , ప్రకాష్ నాయుడు, సురేష్ చౌదరి, మాధవరెడ్డి, లోకి నాయుడు, గోపీనాథ్ రెడ్డి, గోవర్ధన్, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దారుకి పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గూడలి గ్రామానికి చెందిన పలువురు మహిళలు కే జేజే రావును మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట మండలం గూడలి గ్రామానికి చెందిన జి కోటమ్మ, ఎమ్ ప్రభావతి, టి పెంచలమ్మ, ఆములూరు నాగార్జున్‌లు కలిసి కేక్ కట్ చేసి తహశీల్దారుకు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కోట మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలో చేయాలని కొనియాడారు. అనంతరం తహశీల్దార్ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న శంకర్ రెడ్డి

కూరపాటి శంకర్‌రెడ్డిని అభినందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం సాయంకాలం సత్యవేడు నియోజకవర్గం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని దీనికి కావాల్సిన నిధులను టిటిడి ఆధీనంలోకి తీసుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు. మండలంలోని కూటమి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాబోయే పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధమై కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం టిడిపి నాయకుడు రవి నాయుడు గృహంలో అల్పాహార విందు స్వీకరించారు. అనంతరం రవి నాయుడు శంకర్ రెడ్డిని ఘనంగా తన నివాసంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంద రోజులు పనిచేసి ఉపాధి పొందండి

-డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, విఎస్‌పురం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పెర్క్యూలేషన్ పాండ్ పనులను డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో మాట్లాడుతూ పది మంది శ్రామికులు ఓ గ్రూప్‌గా ఏర్పడి కొలతలు ప్రకారం పని చేసి 307 రూపాయలు రోజువారీ వేతనం పొందాలని సూచించారు. వారానికి 1,842 రూపాయలు, 100 రోజులకి 30,700 వేల రూపాయలు ఓ ఆర్థిక సంవత్సరంలో వేతనం పొంది కుటుంబం ఆర్థిక స్థితిని మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సివి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఉపాధి హామీ ద్వారా శ్రామికులకు పనులు కలిపించడంతో పాటు కమ్యూనిటీ ఆస్తులను సృష్టించడం వల్ల గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందడం వల్ల పట్టణాలకు దీటుగా ఉపాధి హామీ ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చునని ఆయన పిలుపు నిచ్చారు. ఎన్‌యంఎంఎస్ హాజరులో వంద శాతం పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతీ రోజూ గ్రామ స్థాయిలో పని చేస్తున్న శ్రామికుల ఫోటోలను మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. వివిధ ఫలాల చెట్లు, ఊల తోటలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి సరిత, అధనపు కార్యక్రమాధికారులు డి చంద్రశేఖర్ రాజు, ఏ దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ భాను శేఖర్ రావ్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ మల్లికార్జున్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..డిసెంబర్ 9వ తేదీ చేన్నవారిపాలెంలో చోటుచేసుకున్న దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులు చేన్నవారిపాలెం గ్రామానికి చెందిన రాజశేఖర్ ,కిరణ్ తాగుడు, పేకాటకు అలవాటు పడిన వీరిద్దరూ విలాసాలకు అవసరమైన డబ్బు కోసం తాళం వేసిన విజయ్ కుమార్ ఇంటిని ఎంచుకొని దొంగతనానికి పాల్పడ్డారు. కొంతకాలం వారి వద్ద బంగారు నగలు ఉంచుకొని విషయం సద్దుమణిగాక బంగారాన్ని అమ్మి పేకాటకు వెళ్లాలని నిశ్చయించుకున్నారు. ఇందులక్ష భాగంగా బంగారం అమ్మటానికి వెళుతున్న నిందితులు బుధవారం పాండూర శివాలయం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 50 గ్రాములు బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తాళం వేసి వేరే ఊరికి వెళ్లే సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని దాని ద్వారా ప్రత్యేక నిఘాను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

ఫారెస్టు అధికారుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్లు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: తిరుపతి - పీలేరు మార్గంలో నాగయ్యగారిపల్లె వద్ద కారులో అక్రమంగా రవాణా చేస్తున్న తొమ్మిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను ఫారెస్టు రేంజి సిబ్బంది, బేస్ క్యాంపు స్ట్రైక్ ఫోర్సు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రవాణాకు ఉపయోగించిన కారును సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్ పట్టుకున్నారు. జిల్లా అటవీశాఖాధికారి సాయిబాబా వ్యూహ రచన మేరకు డిప్యూటీ రేంజర్ చైతన్య, ఎఫ్‌బిఓలు రవి, సదాశివయ్య ఫోర్స్ అధ్వర్యంలో నాగయ్యగారిపల్లె టేకు ప్లాంట్ పరిసరాల్లో కూంబింగ్ చేపట్టింది. బుధవారం తెల్లవారుజామున తిరుపతి–పీలేరు రోడ్డు మార్గంలో నాగయ్య గారిపల్లి సమీపంలోని టేకు ప్లాటు వద్ద నిఘా వుంచారు. బుధవారం ఉదయం 4 గంటల సమయంలో అనుమానిత కారు రాగా ఆ కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వెంటనే అప్రమత్తమై వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా రమేష్ సురుటైయాన్, గోవిందరాజ్ వెళ్ళియాన్ లను సిబ్బంది చుట్టుముట్టి పట్టుకున్నారు. మిగిలిన నిందితులు పారిపోయారు. అటవీశాఖ సిబ్బంది ఒక కారును, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ.130 లక్షలు ఉంటుందని తెలిపారు. పారిపోయిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండల వైసిపి నాయకులు, బుధవారం ఉదయం బిఎన్ కండ్రిగ మండల వైసిపి అధ్యక్షుడు కెమణి నాయుడు ఆ పార్టీ నాయకులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి , తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నూకతోట రాజేష్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివ ృద్ధి కలిగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జిల్లా క్రియ శీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, ఆర్‌టిఐ విభాగ కార్యదర్శి రవి రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, కత్తి సురేష్, కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

పందుల పెంపకంతో ఉపాధి

ప్రజాశక్తి - క్యాంపస్ : శాస్త్రీయ పద్ధతుల్లో పందుల పెంపకంతో ఉపాధి అవకాశాలు మెండు అని వర్సిటీ డీన్ డాక్టర్ ఆర్‌వి సురేష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలోని పశువైద్య కళాశాలలోని పశు ఉత్పత్తుల సాంకేతిక శాస్త్ర విభాగం (లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ) రెగ్యులర్ యూజీ, పీజీ, పీహెచ్‌డీ బోధనతో పాటు యూజీ విద్యార్థుల కోసం "ఎర్న్ వైల్ యు లెర్న్ ఆన్ పోర్క్ ప్రాజెక్ట్" అనే ప్రత్యేక పథకాన్ని 1970 సంవత్సరం నుంచే విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రారంభించి అమలు చేస్తున్న విభాగంగా ఇది గుర్తింపు పొందిందని, ఈ పథకంలో భాగంగా ఎంపికైన మూడవ సంవత్సరం బీవీఎస్సీ అండ్ ఏహెచ్ విద్యార్థులకు శాస్త్రీయ పందుల పెంపక యాజమాన్య పద్ధతులు, పోషణ, పంది మాంసపు ప్రత్యేకతలు , పరిశుభ్రమైన పంది మాంస ఉత్పత్తుల్లో పాటించవలసిన మెలకువలపై ప్రాయోగిక శిక్షణ అందిస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 12 మంది విద్యార్థిని విద్యార్థులు ఐదు నెలల పాటు శాస్త్రీయ పందుల పెంపకం, పరిశుభ్ర పంది మాంస ఉత్పత్తులపై శిక్షణను పొందారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, నగదు బహుమతులు అందించారు. ముఖ్య అతిథి విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ ఆర్.వి. సురేష్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. జగపతి రామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, డాక్టర్ నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన డిజిటల్ మార్కెటింగ్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుధారాణి ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు బుధవారం ముగిసింది. ఈ కోర్సు కెరీర్ గైడెన్స్ , ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎం ప్రశాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కోర్సుకి 7ప్రొటెక్ డిజిటల్, ఐటి సొల్యూషన్స్, తిరుపతి కంపెనీకి చెందిన సిబ్బంది మధులిక, హరీష్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు (మొదటి బ్యాచ్)ఈ కోర్సులో శిక్షణ పొందారు.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గత వైసీపీ పాలనలో వడమాలపేట మండలం అప్పలా యగుంట నుండి కమ్మపల్లికు వెళ్లే గుంతల మయమైంది. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే నిత్యం ప్రజలు నానా కష్టాలు పడేవారు. నరకయాతన అనుభవించేవారు. వారి కష్టాలు చూసిన గాలి భాను ప్రకాష్ ఎన్నికల ప్రచారం లో రోడ్డు నిర్మాణం పూర్తికి హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లు వేయడం ప్రారంభం కావ డంతో నేడు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నాబార్డ్ ద్వారా రు. 1.70 కోట్ల (ఒక కోటి 70 లక్షలు) నిధులు మంజూరు చేయించి శంకు స్థాప న చేసి రోడ్డు పనులు ప్రారం భిం చారు. తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడం తో ఆ రోడ్డు కు కొత్త కళ వచ్చింది.

CHANGE OF NAME
I,Anandhapillai Janaki, (Old Name) W/o Ranganadhan Janardhan, R/o. 1-49/8, SVP Colony, Tiruchanoor, Tirupati Rural, Tirupati District-517 503, AP. I Changed my name to **ANANDANPILLAI JANAKI.** Hence forth, I Will be Known as **ANANDANPILLAI JANAKI (New Name).**

ముక్కోటి రోజు ముంచిన ప్రభుత్వం: వైసిపి

మాట్లాడుతున్న వైసిపి సీఈసీ సభ్యులు కొడవలూరు భక్తవత్సలరెడ్డి

ప్రజాశక్తి- వాకాడు: ముక్కోటి రోజున టిడిపి ప్రభుత్వం ప్రజలను ముంచిందని వైసిపి సీఈసీ సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో వాకాడు ప్రజలకు టిడిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని వైసిపి సీఈసీ సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి తిరుపతి జిల్లాలో కలిపామని తెలిపారు. ఎలక్షన్లకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబు వైసీపీపై మండిపడి గూడూరు నియోజకవర్గాన్ని తిరిగి మళ్లీ నెల్లూరు జిల్లాలో కలుపుతామని చెప్పి నేడు అన్నదమ్ముల్లా వున్న కోటా, వాకాడు, చిట్టమూరు మండలాలను విడదీసి వాకాడు , చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలిపి ఈ మండలాలకు తీరని ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వాకాడు కోట మండలాలలో ఉన్న కోర్టు, రిజిస్ట్రేషన్, సీఐ కార్యాలయం, ప్రొహిబిషన్ కార్యాలయం, ట్రెజరీ కార్యాలయం, మార్కెట్ యార్డ్ వంటి కార్యాలయాలకు, డివిజన్ కార్యాలయాలకు వాకాడు చిట్టమూరు ప్రజలు దూరం అవుతారని, రాజకీయం ముసుగులో మండల ప్రజలకు అన్యాయం చేయొద్దని సామాన్య ప్రజలు గా ఆలోచించి పార్టీలకు అతీతంగా ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, వాకాటి రవి పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ బుధవారం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. వెంకటగిరి రూరల్ మండల పరిధిలోని అమ్మపాలెం పంచాయతీ, కుప్పంపల్లి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి లబ్ధిదారుడిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు ఆరేటమ్మ కాలనీలోపింఛన్ల పంపిణీలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు, 22వ వార్డు కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. సచివా లయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వాకాడు: ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను వాకాడు మండలంలోని నెల్లిపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీడీవో యం సాయి ప్రసాద్ పర్యవేక్షణలో బుధవారం అందించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మండల టిడిపి అధ్యక్షుడు యం సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు మునిరాజా, పంచాయతీ సెక్రటరీ పెంచలయ్య, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని చెన్నూరులో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మల్లి శ్యామల, అల్లం కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పేదల కళ్లల్లో వెలుగులు చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తు న్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరే షన్ డైరెక్టర్ గంజి మాధ వయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రతినెల 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛన్లు ఒకరోజు ముందుగానే ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచన మేంకు బుధవా రం రామకృష్ణాపురం పంచాయతీలోని గొల్లపల్లిలో ఆయన పెన్షన్ల పంపిణీలో పాల్గొని పేదలకు పెన్షన్లు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట గజపతి, హరిప్రసాద్, వరప్రసాద్, జగ్గయ్య రాయల్, బాబు రాయల్, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న గంజి మాధవయ్య

రామచంద్రాపురం: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎం చిన్నబాబు తెలిపారు. బుధవారం మండలం లోని సి రామాపురం గ్రామంలో లబ్ధిదారులకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో నాలుగు కొత్త పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో పులిరాం సింగ్ తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను సచివాలయ 98 శాతం పంపిణీ చేశారని ఆయన తెలిపారు.